

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 6 పేజీలు






### "భూభారతి"తో
## సమస్యలు పరిష్కారం
### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య భీమ్‌గల్**

నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహద పడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముందుగా జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి (మిగతా 2లో)

### బాల కార్మికులతో పని చేపిస్తున్న
# ఇటుక బట్టి యజమానులు
### - ఇటుక బట్టిలలో అధికారుల తనిఖీలు ఉండవా?

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలంలో ఇటుక బట్టిలలో బాల కార్మికులచే పనిచేయిస్తున్న ఇటుక బట్టి యజమానులు.వివరాల్లోకి వెళితే మండలంలోని బస్సాపూర్ ఇతివారిపేట్ నాగపూర్ తదితర గ్రామాలలో ఇటుక బట్టీలు నిర్వహిస్తూ వారు బాల కార్మికులచే పని చేయిస్తున్న బట్టి యజమానులు ఇటుకకు కావలసిన మట్టి ఎక్కడి నుంచి తెస్తున్నారు. అది కూడా అధికారులకు తెలియడం లేదు? ఇటుక బట్టీలకు తగిన అనుమతులు ఉన్నాయో లేవో అవి కూడా అధికారులకు తెలియకుండా ఉంది. లేదా అధికారులకు తెలిసి ఈ తతంగమంతా నడుస్తుందా ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఏ ఇటుక బట్టిలో చూసిన పెద్ద మొత్తంలో మట్టి,చిన్న చిన్న పిల్లలు వాళ్లు చేత పని చేయిస్తున్నారు. ఈ ఇటిక బట్టిలపై ఇదివరకు ఏ అధికారి గాని రెవెన్యూ (మిగతా 2లో)





### భూభారతి చట్టంపై ప్రతి మండలంలో
## అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య,బీర్కూర్**

భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా బిర్కూర్, నసురుల్లాబాద్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం(మిగతా 2లో)




### బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
## దేవాలయంతో సమానం
### - పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య-బాన్సువాడ**

2లో



## నాగిరెడ్డిపేటలో రైతుల రాస్తారోకో
### - రైస్ మిల్లుల తీరుపై అన్నదాతల ఆగ్రహం

**సూర్య ,నాగిరెడ్డిపేట్,**

ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యం నాణ్యతగా లేదన్న సాకుతో రైస్ మిల్లర్లు ధాన్యం లారీల లోడ్ ను అన్ లోడ్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన రైస్ మిల్లర్ల తీరుకు నిరసనగా నాగిరెడ్డిపేట్ మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన రైతులు గురువారం రాస్తారోకో(మిగతా 2లో)



# "భూభారతి"తో సమస్యలు పరిష్కారం

(మొదటి పేజి తరువాయి)

వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర



వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్,తహసీల్దార్ షబ్బీర్, కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్,మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవాలయంతో సమానం

**సూర్య-బాన్సువాడ**

బాన్సువాడ ఎస్ఆర్ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల తనకు దేవాలయం తో సమానమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. 1998లో కళాశాల కోసం వ్యాపారవేత్త శ్రీరామ్ నారాయణ కేడియా 11.16 ఎకరాల స్థలాన్ని ఇచ్చారని, ఆయన పేరుతోనే కళాశాలను ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 13 వేల మంది విద్యార్థులు పట్టభద్రులవగా  అందులో పదివేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులకు



ధన్యవాదాలు తెలియజేశారు. అంతకుముందు జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ .. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్పొరేట్ కళాశాల లాగా ఉందని, 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కళాశాల అభివృద్ధి కోసం కృషి చేయడం ఎంతో అభినంద`నీయం అన్నారు. కళాశాలల ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన మాట్లాడుతూ.. విద్యతో విద్యార్థులు మంచి వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు బాధ్యత కూడా అవసరమని, సమాజంలో మంచి బాధ్యతగా మెలగాలని పేర్కొన్నారు. జైళ్ల శాఖ ఐజి మురళి బాబు మాట్లాడుతూ.. బాన్సువాడ కళాశాల  ప్రారంభంలో లెక్చరర్ గా నా మొదటి పోస్టింగ్ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, 7 సంవత్సరాలు విధులు నిర్వహించానని అన్నారు. అనంతరం గ్రూప్ 1కు ఎంపికై  జైళ్ల శాఖలో ఉద్యోగం వచ్చిందని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత రాజకీయాల్లోకి కూడా రావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య బీమా అవసరమని, కేంద్ర ప్రభుత్వం అందించే భీమాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, బాన్సువాడ, బోధన్  సబ్ కలెక్టర్ లు కిరణ్మయి, వికాస్ మహతో, ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ స్వామి, స్థలదాత మనవడు రోహిత్ కేడియా, పోచారం భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)

జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసినచో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాల లో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. ఈ సదస్సులో మండల ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ తహసీల్దార్ లత,ఎంపీడీఓ మెహబూబ్ ,మాజీ ఎంపిపి రఘు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు,  ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులతో పని చేపిస్తున్న ఇటుక బట్టి యజమానులు

(మొదటి పేజి తరువాయి)

ఇటుక బట్టిలలో అధికారుల తనిఖీలు ఉండవా?అధికారులు కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు ఎలాంటి తనిఖీలు కూడా చేయడం లేదు. మరి అధికారులు ఇటుక బట్టి యజమానులు కుమ్మక్కయ్యారా అని ఆలోచన ప్రజల్లో కలుగుతుంది ప్రతిరోజు కొన్ని వెయ్యిల ఇటుక తయారు చేస్తున్నారు వాటికి కావాల్సిన మట్టి ఎక్కడిది ఎవరిచ్చారు పర్మిషన్ మట్టికి కొందరు ఇటుక బట్టి యజమానులు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వెనకాల నాగపూర్ జలాల్పూర్ దగ్గర బట్టీలు పెట్టుకున్నారు వాళ్లకు మట్టి కావాలంటే అర్ధరాత్రి ఆ ప్రాజెక్టులో నుంచి తీసుకువచ్చిన ఎవరూ పట్టుకునేది లేదు అందుకే పెద్ద మొత్తంలో ఇటుక బట్టీలలో మట్టి కుప్పలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల్లో సంపాదిస్తున్నారు ఇటుక బట్టి యజమానులు. ఇకనైనా ఈ ఇటుక బట్టీలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన బట్టి యజమానుల పైన కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# నాగిరెడ్డిపేటలో రైతుల రాస్తారోకో.

(మొదటి పేజి తరువాయి)

చేపట్టారు. హైదరాబాద్– బోధన్ ప్రధాన రహదారి పైన రైతులు బైఠాయించి రాస్తారోకో చేశారు. మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ ఆధ్వర్యంలో చీనూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని కొనుగోలు కేంద్రం నుంచి కొనుగోలు చేసిన ఏడు లారీల ధాన్యాన్ని లోడ్ వివిధ రైస్ మిల్లులకు సొసైటీ సిబ్బంది పంపించారు. ఈ వరి ధాన్యం నాణ్యతగా లేదని, ఔటాన్ సరిగా రావడం లేదన్న కారణంతో వడ్ల లారీలను అన్లోడ్ చేయకుండా రైస్ మిల్లర్లు అలాగే ఉంచారు. దీంతో రైస్ మిల్లుల తీరుపై రైతులు నిరసన తెలుపుతూ గ్రామంలో కొనుగోలు కేంద్రంలో కాంటాను నిలిపివేసి ఆందోళన చేపట్టారు.రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి ఇన్చార్జి సీఐ సంతోష్ కుమార్ ,స్థానిక ఎస్సై మల్లారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించబోమని రైతులు తేల్చి చెప్పారు. దీంతో స్థానిక తహసిల్దార్ ఈ విషయమై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరిస్తారని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు.ఈ కార్యక్రమంలో చీనూర్ గ్రామానికి చెందిన రైతు నాయకులు హన్మంత్ రెడ్డి, కాంత రెడ్డి, నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సిద్దయ్య ,మేకల నారాయణ, మేకల కిష్టయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో పర్యటించిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి నియోజకవర్గ పర్యటనలో  భాగంగా కామారెడ్డి పట్టణంలోని SC కాలనిలో ప్రజలను కలిసిన గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి  ఈ సందర్భంగా కాలని వాసుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కాలని వాసులు  తాగు నీటి సమస్య  మరియు వివిధ సమస్యల విషయమై MLA దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత తొందరలో సమస్య తీరుతుందని మాట ఇవ్వడం జరిగింది. ఈ విషయమై కామారెడ్డి జిల్లా మున్సిపాలిటీ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత తాగునీరు రాని ప్రాంతాలకు వెంటనే త్రాగునీటి సరఫరా చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు శీలం చిన్న రాజులు ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు విపుల్ జాయిన్ తదితర నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి గారు మాట నిలబెట్టుకోండి

## -సీఎం చిత్రపటానికి పార్ట్ టైం అధ్యాపకుల వినతి -తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను గుర్తించి ఇచ్చిన హామీలను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని కోరుతూ తెలంగాణ విశ్వ విద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని అధ్యాపకులు గురువారం సీఎం చిత్రపటానికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైం అధ్యాపకుల అధ్యక్షుడు డా. రమేష్ కనుకు మాట్లాడారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీల భర్తీ కోసం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 ని సమూలంగా సవరించి తమ సర్వీసులను గుర్తించి నియామాకాలలో తమకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి యూనివర్సిటీల లో పనిచేస్తున్న తమకు కనీస వేతన సదుపాయం లేదని వాపోయారు. తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని అన్నారు. తమకు ఉద్యోగ భద్రత లేని కారణంగా కుటుంబ పోషణ సైతం భారమై తమ బ్రతుకులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లను గుర్తించి తమతో పాటు తమ కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని పత్రికల ముఖంగా కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డా. సునీల్ కుమార్, డా. కనకయ్య, డా. శ్రీను కేతావత్, డా. శ్రీకాంత్ గౌడ్, డా. పోతన, శ్రీకాంత్ బొమ్మిడి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి 600 రూపాయల కూలి ఇవ్వండి

## - AIKMS వేల్పూర్ భూమయ్య

**సూర్య ఇందూర్**



జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. రాబోయే రోజుల్లో ఉపాధి పనులను క్రమేనా నిలిపి వేసేందుకు కుట్ర పన్నుతుందని మొన్న దీనికి కేటాయించిన బడ్జెట్లో కోత పెట్టిందని అఖిలభారత రైతుకూలి సంఘం AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు కల్పించి 600 రూపాయల కూలీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మోపాల్ గ్రామంలో ఉపాధి కూలీల పని క్షేత్రంలో కూలీలతో మాట్లాడినారు కరపత్రాలు పంచుతూ అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి యాక్ట్ ప్రకారం కూలీలకు కల్పించే వసతులు ఏమీ లేవని, పని క్షేత్రంలో నీడ వసతి గాని, నీటి వసతి గాని, మెడికల్ కిట్టు గాని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు గానీ లేవని వారు అన్నారు. కూలీలకు వారానికి ఒక గ్రూప్ వారికి మాత్రమే పని కల్పిస్తున్నారని, కనీసం వందరోజుల పని దినాలలో 40 రోజులు కూడా పనులు కల్పించలేదు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు గత సంవత్సరం రోజుకు 300 రూపాయలు నిర్ణయిస్తే ఈ సంవత్సరం దానికి ?7 పెంచి 307 రూపాయలు నిర్ణయించిందని కేవలం ఏడు రూపాయల పెంపు పెరుగుతున్న నిత్యవసర ధరలతో పోలిస్తే ఏమాత్రం సరిపోదని వారన్నారు. కూలీలకు పనిముట్లు అందజేయడం లేదని కనీసం గడపరా, పారా సరి చేయుటకు డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు. గ్రామ ప్రాంతాలను మున్సిపల్ లో, నగరాలో కలపడం వల్ల ఉపాధి పనులు పొందిన కూలీలకు దీనివల్ల పనులు దొరకడం లేదు, ఈ రకంగా 50% కూలీలు పనులు కోల్పోయారు. పట్టణ వాసులకు కూడా ఉపాధి హామీ పనులు కల్పించాలని వారన్నారు. కూలీలకు రేషన్ ద్వారా తక్కువ ధరలకే పోషక విలువలు కలిగిన నిత్యావసర సరుకులు అందించాలని వరన్నారు. అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి హామీ జాబ్ కార్డు ఇవ్వాలని అన్నారు. పనులు చేసిన కూలీలకు డబ్బులు సకాలంలో వారి ఖాతాలో జమ చేయడం లేదని వారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో AIKMS జిల్లా సహాయకార్యదర్శి అగ్గు చిన్నయ్య, CPI ML న్యూడేమోక్రసి మోపాల్ మండల కార్యదర్శి బండమీద నరసయ్య, AIKMS జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న, చెగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాలూరాలో శివనామ సప్తాహ ప్రారంభం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో అఖండ శివ నామ సప్తాహ్ కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఈ శివ నామ సప్తహ్ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ఏడు రోజుల పాటు జరిగే సప్తహాలో ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుండి భజనలు, కీర్తనలు మార్మోగుతాయని వారు వివరించారు. సాయంత్రం వేళల్లో శివ పాతకం పఠనం ఉంటుందని, అలాగే వివిధ ఆధ్యాత్మిక సిద్ధాంతులచే రాత్రిపూట ప్రవచనాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతిరోజూ రాత్రి 11 గంటలకు హారతి కార్యక్రమంతో రోజు ముగుస్తుందని వారు పేర్కొన్నారు.సప్తహ్ ముగింపు రోజున భారీ అన్నదాన కార్యక్రమం ఉంటుందని సంఘ సభ్యులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో సంఘ సభ్యులు శంకర్, శ్రీకాంత్, వీరేశం, శివ తదితరులు పాల్గొన్నారు.

## మంగళూరులో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మంగళూరు గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ గురువారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఖండించిన జొన్నలను ప్రభుత్వము ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు జొన్నలను తక్కువ ధరకు దళారులకు విగ్రహించి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అచ్చంపేట సహకార సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, నాయకులు చాకలి సాయిలు, లక్ష్మారెడ్డి లతోపాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాను పరిశీలించిన ఎంపిడిఓ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని శివయిపల్లి, ఆరేపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాను ఎంపిడిఓ రఘురామ్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇంటి కల నెరవేరే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం లక్ష్యం సామాన్య ప్రజల గృహావసరాలను తీర్చడం అన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా పారదర్శకత ఉండాలని, అసలైన లబ్ధిదారులే జాబితాలో చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఖచ్చితమైన జాబితాను రూపొందించాలంటూ ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు..

## పశువులకు గాలి కుంటు టీకాలు

**సూర్య,లింగంపేట్**




లింగంపేట మండలంలోని జల్దిపల్లి గ్రామంలో గురువారం పశువు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశువైద్యాధికారి హన జోనస్ తెలిపారు. గ్రామంలో 55 ఆవులకు,45 గేదెలకు, గాలికుంటు టీకాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రవి,గోపాలమిత్ర ఎజాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు సమర్పించాలి

## - ఎంపిడిఓ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని గ్రామాలలో రాజీవ్ యువ వికాసం కోసం మీ సేవలో ఆన్లైన్ దరఖాస్తు చేసినవారు మాత్రమే అన్ని పత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో అందించాలని రాజంపేట ఎంపిడిఓ రఘు రామ్ గురువారం సూచించారు.

## నేడే ఉపాధి కార్యాలయంలో - ఉద్యోగ మేళా

**సూర్య- మోపాల్**

నిరుద్యోగులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగఅవకాశాలుకల్పించడానికి 25న ఉద్యోమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ, పార్మసి, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఆర్యులని తెలిపారు. ఆసక్తిగల వారు శివాజీనగర్ లోని ఉపాధి కల్పన కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఉద్యోగ మేళకు హాజరు కావాలని చేప్పారు. బయోడేటా, ఆధార్ కార్డ్, పదో తరగతి ధ్రువ పత్రం, పీపీ ఫోటోలు, వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన

**సూర్య,భీమ్‌గల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంపై క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలిస్తున్నారు. పట్టణంలో ఈ పథకానికి 575 మంది యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులు ఎంతమంది, అనర్హులు ఎంతమందో గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ ఆధ్వర్యంలో వార్డ్ అధికారులు పట్టణ ంలో దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల లోకి వెళ్లి పరిశీలన చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్లిన అధికారులు పథకానికి అర్హత ఉందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలన జరిపి నివేదిక తయారు చేస్తున్నారు. పథకానికి నిజమైన అర్హులను గుర్తించేందుకు ఈ క్షేత్ర స్థాయి పరిశీలన అధికారులతో చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. సర్వే లో మేనేజర్ నరేందర్, వార్డ్ అధికారులు ఉన్నారు.

## ఉగ్రవాదులను సమూలంగా నిర్మూలించాలి

### - మహమ్మద్ అబ్దుల్ సలాం

**సూర్య- బిక్కనూర్**



జమ్మూ కాశ్మీర్ లోని పాహల్గాంలో మత ప్రాదిపాదికన ఉగ్రవాదులు 26 మంది అమాయకపు టూరిస్టులను కాల్చి చంపడం హేయమైన చర్య అని, సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్ర దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పాకిస్తాన్ పై యుద్ధం జరిగితే భారత ఆర్మీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుండాలని, దేశం కోసం తన ప్రాణ త్యాగం చేయడానికి తాను ముందుంటానని ఆయన చెప్పారు. ఉగ్రదాడిలో మరణించిన అమరులకు ఆయన నివాళులు అర్పిస్తూ, దేశం మొత్తం అమరులైన వారికి అండగా ఉండి, మరొక్కసారి పాకిస్తాన్ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా యుద్ధం చేసి అక్కడ ఉన్న ఉగ్రవాదులను పూర్తిగా తుది ముట్టాడ్డించాలని, దేశం కోసం కుల మతాలకతీతంగా కేంద్ర ప్రభుత్వానికి, ఆర్మీ జవాన్లకు మద్దతు తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## కేంద్ర నిఘ వర్గాల వైఫల్యం కారణంగానే దాడి

**సూర్య- బిక్కనూర్**




కేంద్ర నిఘా వర్గాల వైఫల్యంతోనే జమ్మూ కాశ్మీర్ లోని పహల్వాల్ లో అమాయకపు టూరిస్టులను ఉగ్రవాదులు కాల్చి చంపారని, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీ రామ్ వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తూ సంఘీభావం తెలిపారు. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉగ్రవాదులను గుర్తించి హతమార్చాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని ఆల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణారహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాద చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు ఇది ఇరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు భిన్నత్వంలో ఏకత్వం కలిగిన వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల మనగోరేది ఏమీ లేదని అన్నారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు కేంద్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు దేశంలో ఆర్మీలో 2 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు పునారవృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో ధృర్యాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో కొత్త నరసింహులు ముధం అరుణ్కుమార్ శ్రీనివాస్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్ట్ దాడుల మృతులకు నివాళులు

**సూర్య,భీమ్‌గల్**



కాశ్మీర్ పర్యటన కు వచ్చిన వారిపై కాల్పులు జరిపిన పాకిస్తాన్ టెర్రరిస్ట్ లది పిరికిపంద చర్య అని బొర్ర హనుమాన్ యూత్ సభ్యులు అన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. కాశ్మీర్ పహాల్గామ్ టెర్రరిస్ట్ దాడుల్లో అసువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ గురువారం రాత్రి పట్టణాల క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ బడా భీంగల్ చౌరస్తా నుండి సుదర్శన్ టాకీస్ వరకు సాగింది. ర్యాలీ లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తా న్ డౌన్, డౌన్, భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేశారు. పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం తగిన రీతిలో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. పహాల్గమ్ వ్యాలీ లో విహార యాత్ర కు వెళ్లిన వారిలో హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపడం, కాల్పుల్లో 27 మంది చనిపోవడం హిందువుల కు హెచ్చరిక లాంటిదని అన్నారు. హిందువులు కుల, మతాల కు అతీతంగా ఏకం అవ్వాలని, లేకుంటే భవిష్యత్తు దారుణం అయ్యే అవకా శం ఉందన్నారు. బస్టాండ్ లో టెర్రరిస్ట్ దాడుల్లో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బొర్ర హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్ర ంలోని అంబే ద్కర్ చౌరస్తా ప్రాంతం లో గురువారం పాకిస్తాన్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ



సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ మాట్లాడుతూ అమాయకమైన హిందు వుల ప్రాణాలు కాశ్మీర్ పల్గా ప్రాంతంలో ఉగ్రవాదులు హిందువులను పట్టుకొని హిందువుల కాదని అడిగి ప్రాణ తీయడం బాధాకరమన్నారు. ఉగ్రవాదులు సైతం హిందువు లను టార్గెట్ చేసి ప్రాణాలు తీయడం రేపటి తరానికి ముప్పుగా భావించి జాగ్రత్త పడాలన్నారు. ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపి భారతదేశం పైన హిందువుల పైన మరొకసారి దాడి చేయ డానికి ఈ దేశమంటే ఏంటో వణుకు పుట్టే విధంగా రాష్ట్ర ప్రధాని సమా ధానం ఇవ్వబోతున్నారన్నారు. అమరులైన హిందువులకు శాంతి చేకూరా లని కోరుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాపురెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మహారాజుల మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు,వెంకట్రావు,జిల్లా కార్యదర్శి పెద్ది సంగీత, మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, సుభాష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రజనీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు అందాల ఉదశ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య, కిసాన్ సంఘ మండల అధ్యక్షుడు చేపూరి పోశెట్టి,మండల ఎస్టి మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్,సీనియర్ నాయకులు వడ్లల్లేశం, చేపురి వంశీ,సత్తిరెడ్డి,భూత్ అధ్యక్షుడు బొల్లు గణేష్,గుర్రపునీల్ రెడ్డి,సింగ్ సంతోష్ కుమార్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా చైర్మన్గా బాధ్యతలు తీసుకున్న లక్ష్మీనరసగౌడ్ పాల్గొన్న సుభాష్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



క్రీడా చైర్మన్గా గురువారం రోజున లక్ష్మీ నర్సాగౌడ్ బాధ్యతలు చేపట్టారు. కొన్ని సంవత్సరాలుగా క్రీడా ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ రంగంలో ఉంటున్న సభ్యులందరూ ఒక సొసైటీగా ఏర్పడి క్రీడాను ఏర్పాటు చేస్తున్నారు ఆధ్వర్యంలో అందరూ కలిసి పనిచేస్తూ రియల్ ఎస్టేట్ రంగాన్ని కామారెడ్డి జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి దిశకు ప్రయత్నం చేస్తున్న వాటిలో ఒకటి క్రీడ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొని క్రీడా సభ్యులను అభినందించారు ఈ సందర్భంగా వారు పడుతున్న కష్టసుఖాలను అధిగమించి కామారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత అభివృద్ధి చెందే విషయంగా ప్రయత్నం చేయాలని కోరారు అంతేకాకుండా నూతనంగా ఏర్పాటైన క్రీడా సంఘ సభ్యులకు ఈ సందర్భంగా అభినంద నలు తెలియజేశారు సంఘానికి తన వంతుగా కృషి చేస్తానని ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో క్రీడా సభ్యులు దేవసేన పటేల్ చందర్ నాయక్ రవీందర్ గౌడ్,రాజు రెడ్డి,,శంకర్,రమేష్,, లచ్చిరెడ్డి, మట్ట శ్రీనివాస్,వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల ను కాంటా చెయ్యరు రైతులకష్టాలు తీర్చరు అధికారులు స్పందించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం మల్లుపేట గ్రామంలో 20 రోజులుగా వడ్లు కల్లాల వద్ద రైతులు పోయాగా ఇంతవరకు కాంటా చేయడానికి ఎవరు రావట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు గురువారం సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు కు రైతులు ఫోన్ చేయగా రైతుల కష్టాలు తెలుసుకోవడానికి స్వయంగా మాజీ జెడ్పిటిసి వడ్ల కల్లాల వద్దకు వెళ్లారు. 20 రోజులుగా ఎందుకు సింగిల్ విండో సిబ్బంది రావడం లేదని రైతుల ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఆయన సింగిల్ విండో సీఈవో ఫోన్ చేసి వడ్లను తరలించడం లేదని ప్రశ్నించారు. అమాలీలు దొరకడం లేదని రెండు రోజుల్లో వడ్లను తరలించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరి దిగుబడి తక్కువ వచ్చింది అంటే వచ్చిన వడ్లను కూడా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయడం లేదని రైతులు వివరించారు. గతంలో ఇటువంటి కష్టాలు తాము చూడలేదని వారు అన్నారు. వెంటనే అధికారులు వడ్లను తరలించడానికి తగిన ఏర్పాటు చేయాలని ఎండలు మండుతున్న తరుణంలో రైతులు వడ్ల కోసం వెళ్లి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట సురేష్ ఆ గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షుడు హనుమాన్లు గ్రామ టిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రైతులు పొన్న గోవర్ధన్ గొండ స్వామి పల్వంచ చిన్న సాయిలు దార పెద్ద గంగారం లావణ్య అనుషవ్వ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు సమర్పించాలి. ఎంపిడిఓ

**సూర్య రాజంపేట**



రాజంపేట ఎంపిడిఓ రఘురామ్ గురువారం మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం కోసం “మీ సేవ” ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ దరఖాస్తుల హార్డ్ కాపీలను సంబంధిత గ్రామా ల మండల పరిషత్ కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని తెలి పారు. దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాలు మూడు సెట్లలో సమర్పించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అర్హత గల అభ్యర్థి ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని, ఆలస్యం చేయకుండా పత్రాలను సమర్పించాలని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండ ల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్ గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తూకం జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. అంతేకాకుండా సన్న రకం ధాన్యం వడ్ల సైజును యంత్రంలో ఆయన పరిశీలించారు. కొనుగో లు కేంద్రంలో వరి ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించి తూకం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ సంఘం అధ్యక్షురాలు కైరున్ బి, ఐకెపిసిసి సాయిలు , వై. సాయిలు, ఉప్పరి విటల్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం సీపీ పోతరాజు సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్, కంప్యూటర్ సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.గంజాయి కీ బానిసైన వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.సైబర్ మోసగాళ్ల నుండి ప్రజలను అప్రమత్తం చేయాలని సీపీ సూచించారు.సీపీ వెంబడి నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ రాజశేఖర్,సిబ్బంది ఉన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం మరొక ఎస్సై సస్పెన్షన్కు గురి జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గత ఏడాది ఒక వ్యక్తి దృశ్యమైన కేసులో విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన రామారెడ్డి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఎస్సై నరేష్ ఐ జి పి చంద్ర శేఖర్ రెడ్డి సస్పెండ్ చేయడం జరిగింది. ఈ కేసులో ఫిర్యాదుదారులు అనేకసార్లు పోలీసులను ఆశ్రయించి నప్పటికీ ఎస్సై సంబంధించిన కేసు పట్టించుకోకపో వడంతో fir నమోదు చేయకుండా ఆలస్యం చేయడమే కారం కాకుండా కనీసంగా ప్రాథమిక విచారణ కూడా చేపట్టలేకపోవడ ంతో జిల్లా ఎస్పీ దృష్టికి వచ్చింది తక్షణమే జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ విషయాన్ని తీవ్రంగా ప్రయాణించి నిజా నిజాలను విచారించాలని కేసు 48 గంటల్లో పరిష్కరించబడింది నిర్లక్ష్యం వహించిన ఎస్ఐ నరేష్ పై వెంటనే ఐజిపి గారి పంపడంతో విషయాన్ని సీరియస్ గా తీసుకున్న ఐ జి పి ఎస్సై సస్పెండ్ చేయడం జరిగింది ప్రజా సేవలో పద్ధతులు విస్మరించిన పోలీసు లు అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నారని జిల్లా ఎస్పీ చట్టముందు ఎవరు పెద్దవారు కాదని అన్న దృక్పథంతో ఈ చర్యలు చేపట్టామన్నారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి దిశగా పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేస్తుం దని బాధ్యత లేకుండా ప్రవర్తించే పోలీస్ సిబ్బందిపై ఇలా ఉంటుందని ఆయన వివరించారు. ఇకముందు పోలీసులు ఏ కేసును కూడా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆయన సూచించారు.

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో

# ఇంటర్ విద్యార్థులకు మెగా జాబ్ మేళా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో HCL TechBee-a జిల్లాలో మే 6న మంగళవారంరోజున Software రంగంలో ఉద్యోగ మేళాబీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ఆశీష్ సన్ఘ్వన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో HCL Technologies వారు నిర్వహిస్తున్న TECH Bee Programme కొరకు 2024 మరియు 2025లి సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు MPC,MEC,CEC/BIPC Vocational Computers విద్యార్థులకు, మే 6న (మంగళవారం) రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ మరియు సైన్స్) కళాశాల ఆడిటోరియం, కామారెడ్డి లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ శ్రీ.ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గతంలో



60కి పైగా విద్యార్థులు HCL TECHలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. దీనిలో భాగంగా మే 6న జిల్లా లోని అర్హతగల ప్రతి ఒక్క విద్యార్థి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకో వాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం, హెచ్ సి ఎల్ ప్రతినిధి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ మరియు ప్రవేట్ కళాశాలలో MPC, MEC, CEC/ Vocational Computersలో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, ఆండ్రాయిడ్ మొబైల్తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి.ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ను 80740 65803 /7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# మిస్సింగ్ టు మర్డర్

**- పోలీసుల దర్యాప్తులో బహిర్గతమైన దారుణ నేరం**

**- భార్య, ప్రియుడు, ఇద్దరు స్నేహితులు కలసి పన్నిన ఘోర కుట్ర!**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తేది 01.02.2025 ఉదయం రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామారెడ్డి గ్రామానికి చెందిన గొల్ల తిరుపతి, తండ్రి: మల్లయ్య, వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, కులం: గొల్ల, R/o ఈసన్నపల్లి, గ్రామం రామారెడ్డి మండలం అనే వ్యక్తి గత సంవత్సర కాలం నుండి కనిపిం చకపోవడంతో, అతని అన్న గొల్ల నాగమల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడినది. ఈ కేసులో, కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి ఏ.ఎస్.పీ. B.చైతన్య రెడ్డి, IPS, ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయబడినది. తాజా దర్యాప్తులో ఈ మిస్సింగ్ కేసు హత్య కేసుగా గుర్తించడం జరిగింది. పోలీసుల విచారణలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. తుది విచారణలో తేలింది ఏమనగా, గొల్ల తిరుపతి భార్య మనెవ్వ, ఆమె ప్రియుడు కందూరి లింబయ్య ఏ లింబాద్రి నివాసం ఈసన్నపల్లి మరియు అతడి స్నేహితులు షేక్ హయ్యత్ ఏ భాషా మరియు ధరణి లింబయ్య అనే నలుగురు కలిసి పథకం ప్రకారం తిరుపతిని హత్యచేసినట్లు తేలింది.పోలీసుల విచారణలో వెల్లడైన విషయాలు ఇలా ఉన్నాయి గతంలో గల్ఫ్ దేశంలో పనిచేసిన గొల్ల తిరుపతి, ఇటీవల తన గ్రామానికి తిరిగొచ్చిన తరువాత,



అతని భార్య మనెవ్వకు అదే గ్రామానికి చెందిన కందూరి లింబయ్యతో ఏర్పడిన అక్రమ సంబంధం అడ్డంకిగా మారింది. దీంతో కందూరి లింబయ్య తన స్నేహితులు అయిన షేక్ హయ్యత్ ఏ భాషా మరియు ధరణి లింబయ్య అను వారికి గొల్ల తిరుపతిని హత్య చేయుటకు డబ్బులు ఇవ్వడం జరిగినది. ఈ నలుగురు కలసి, తిరుపతిని హత్య చేయాలని పథకం రచించారు.తాము రూపొందించిన పథకం ప్రకారం, ఫిబ్రవరి 19, 2024న రాత్రి "మందు తాగుదాం" అనే నెపంతో తిరుపతిని కారులో రామారెడ్డి నుంచి ఎక్కించుకొని, నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని గల "డొంకల్" గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి, మందు తాగించి, మత్తులో ఉన్న సమయంలో తిరుపతి మెడకు టవల్ తో గట్టిగా లాగి హత్యచేశారు. అనంతరం వారితో తీసుకెళ్లిన పెట్రోల్ పోసి శవాన్ని ఎవరు గుర్తుపట్టకుండా తగులబెట్టారు. మరుసటి రోజు కాలిపోయిన ఎముకలను అక్కడే గొయ్యి తీసి పూడ్చి పెట్టారు. నిందితులు చూపిన ఆధారాల మేరకు, తహసీల్దార్ గారి ఆధ్వర్యంలో 24.04.2025 న మృతునికి సంబంధించిన అవశేషాలు బయట తీసి, పోలీసుల పంచనామా నిర్వహించబడింది. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి హత్యకు వాడిన ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లు, 3 సెల్ ఫోన్లు, రూ.10,000/- నగదు, ఇతరత్రా వస్తువులు స్వాధీనం చేసుకొనబడినది. నిందితులు A1) కందూరి లింబయ్య ఏ లింబాద్రి, వయస్సు: 41 సం॥, నివాసం: ఇసన్నపల్లి గ్రామం, రామారెడ్డి మండలం (A2) షేక్ హయ్యత్ ఏ భాషా, వయస్సు: 24 సం. నివాసం రామారెడ్డి గ్రామం, రామారెడ్డి మండలం (A3) ధరణి లింబయ్య, తండ్రి: సర్దార్, వయస్సు: 75 సం॥, నివాసం: ఇసన్నపల్లి గ్రామం, రామారెడ్డి మండలం (A4) గొల్ల మనెవ్వ, భర్త తిరుపతి, వయస్సు 40 సం., నివాసం ఇసన్నపల్లి గ్రామం, రామారెడ్డి మండలంలో ఈ కేసు దర్యాప్తులో చురుకుగా పాల్గొని మర్డర్ కేసును ఛేదించిన కామారెడ్డి రూరల్ సీఐ ఎస్. రామన్ని మరియు క్రైం టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు. ఆదేవిదముగా సంఘర్షణలకు తావు లేకుండా, చట్టబద్ధంగా న్యాయం జరగడం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తున్నాం. అని జిల్లా ఎస్పీ అన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం మరొక ఎస్సై సస్పెన్షన్కు గురి జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత ఏడాది ఒక వ్యక్తి దృశ్యమైన కేసులో విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన రామారెడ్డి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఎస్సై నరేష్ ఐ జి పి చంద్ర శేఖర్ రెడ్డి సస్పెండ్ చేయడం జరిగింది. ఈ కేసులో ఫిర్యాదుదారులు అనేకసార్లు పోలీసులను ఆశ్రయించి నప్పటికీ ఎస్సై సంబంధించిన కేసు పట్టిం చుకోకపో వడంతో fir నమోదు చేయకుండా ఆలస్యం చేయడమే కారం కాకుండా కనీసంగా ప్రాథమిక విచారణ కూడా చేపట్ట లేకపోవడ ంతో జిల్లా ఎస్పీ దృష్టికి వచ్చింది తక్షణమే జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ విషయాన్ని తీవ్రంగా ప్రయాణించి నిజా నిజాలను విచారించాలని కేసు 48 గంటల్లో పరిష్కరించబడింది నిర్లక్ష్యం వహించిన ఎస్ఐ నరేష్ పై వెంటనే ఐజిపి గారి పంపడంతో విషయాన్ని సీరియస్ గా తీసుకున్న ఐ జి పి ఎస్సై సస్పెండ్ చేయడం జరిగింది ప్రజా సేవలో పద్ధతులు విస్మరించిన పోలీసు లు అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నారని జిల్లా ఎస్పీ చట్టముందు ఎవరు పెద్దవారు కాదని అన్న దృక్పథంతో ఈ చర్యలు చేపట్టామన్నారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి దిశగా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుం దని బాధ్యత లేకుండా ప్రవర్తించే పోలీస్ సిబ్బందిపై ఇలా ఉంటుందని ఆయన వివరించారు. ఇకముందు పోలీసులు ఏ కేసును కూడా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆయన సూచించారు.

## పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్ర ంలోని అంబే ద్కర్ చౌరస్తా ప్రాంతం లో గురువారం పాకిస్తాన్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ మాట్లాడుతూ అమాయకమైన హిందు వుల ప్రాణాలు కాశ్మీర్ పల్గా ప్రాంతంలో ఉగ్రవాదులు హిందువులను పట్టుకొని హిందువుల కాదని అడిగి ప్రాణ తీయడం బాధాకరమన్నారు. ఉగ్రవాదులు సైతం హిందువు లను టార్గెట్ చేసి ప్రాణాలు తీయడం రేపటి తరానికి ముప్పుగా భావించి జాగ్రత్త పడాలన్నారు. ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపి భారతదేశం పైన హిందువుల పైన మరొకసారి దాడి చేయ డానికి ఈ దేశమంటే ఏంటో వణుకు పుట్టే విధంగా రాష్ట్ర ప్రధాని సమా ధానం ఇవ్వబోతున్నారన్నారు. అమరులైన హిందువులకు శాంతి చేకూరా లని కోరుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాపురెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మహారాజుల మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు,వెంకట్రావు,జిల్లా కార్యదర్శి పెద్ది సంగీత, మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, సుభాష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రజనీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు అందాల ఉదశ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య, రెడ్డి,సింగ్ సంతోష్ కుమార్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరఖాస్తులు సమర్పించాలి. ఎంపిడిఓ

**సూర్య రాజంపేట**

రాజంపేట ఎంపిడిఓ రఘురామ్ గురువారం మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం కోసం "మీ సేవ" ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ దరఖా స్తుల హార్డ్ కాపీలను సంబంధిత గ్రామా ల మండల పరిషత్ కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని తెలి పారు. దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాలు మూడు సెట్లలో సమర్పించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అర్హత గల అభ్యర్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆలస్యం చేయకుండా పత్రాలను సమర్పించాలని తెలిపారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

## మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండ ల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్ గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తూకం జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. అంతేకాకుండా సన్న రకం ధాన్యం వడ్ల సైజును యంత్రంలో ఆయన పరిశీలించారు. కొనుగో లు కేంద్రంలో వరి ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించి తూకం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ సంఘం అధ్యక్షురాలు కైరున్ బి, ఐకెపిసిసి సాయిలు , వై. సాయిలు, ఉప్పరి విటల్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం సీపీ పోతరాజు సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్, కంప్యూటర్ సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.గంజాయి కీ బానిసైన వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నా రు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.సైబర్ మోసగాళ్ల నుండి ప్రజలను అప్రమత్తం చేయాలని సీపీ సూచించారు.సీపీ వెంబడి నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ రాజశేఖర్,సిబ్బంది ఉన్నారు.

## వడ్ల ను కాంటా చెయ్యరు

## రైతులకష్టాలు తీర్చరు అధికారులు స్పందించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం మల్లుపేట గ్రామంలో 20 రోజులుగా వడ్లు కల్లాల వద్ద రైతులు పోయాగా ఇంతవరకు కాంటా చేయడానికి ఎవరు రావట్లేదని రైతులు ఆందో ళన వ్యక్తం చేశారు గురువారం సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు కు రైతులు ఫోన్ చేయగా రైతుల కష్టాలు తెలుసుకోవడానికి స్వయంగా మాజీ జెడ్పిటిసి వడ్ల కల్లాల వద్దకు వెళ్లారు. 20 రోజులుగా ఎందుకు సింగిల్ విండో సిబ్బంది రావడం లేదని రైతుల ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఆయన సింగిల్ విండో సీఈవో ఫోన్ చేసి వడ్లను తరలించడం లేదని ప్రశ్నించారు. అమాలీలు దొరకడం లేదని రెండు రోజుల్లో వడ్లను తరలించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరి దిగుబడి తక్కువ వచ్చింది అంటే వచ్చిన వడ్లను కూడా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయడం లేదని రైతులు వివరించారు. గతంలో ఇటువంటి కష్టాలు తాము చూడలేదని వారు అన్నారు. వెంటనే అధికారులు వడ్లను తరలించడానికి తగిన ఏర్పాటు చేయాలని ఎండలు మండుతున్న తరుణంలో రైతులు వడ్ల కోసం వెళ్లి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట సురేష్ ఆ గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షుడు హనుమాన్లు గ్రామ టిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రైతులు పొన్న గోవర్ధన్ గొండ స్వామి పల్వంచ చిన్న సాయిలు దార పెద్ద గంగారం లావణ్య అనుషవ్వ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్ట్ దాడుల మృతులకు నివాళులు

**సూర్య,భీమ్గల్**

కాశ్మీర్ పర్యటన కు వచ్చిన వారిపై కాల్పు లు జరిపిన పాకిస్తాన్ టెర్రరిస్ట్ లది పిరికిపం ద చర్య అని బొర్ర హనుమాన్ యూత్ సభ్యులు అన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. కాశ్మీర్ పహల్గామ్ టెర్రరిస్ట్ దాడుల్లో అసువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ గురువారం రాత్రి పట్టణాల క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ బడా భీంగల్ చౌరస్తా నుండి సుదర్శన్ టాకీస్ వరకు సాగింది. ర్యాలీ లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తా న్ డౌన్, డౌన్, భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేశారు. పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం తగిన రీతిలో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ వ్యాలీ లో విహార యాత్ర కు వెళ్లిన వారిలో హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపడం, కాల్పుల్లో 27 మంది చనిపోవడం హిందువుల కు హెచ్చరిక లాంటిదని అన్నారు.